# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్
ఆదివారం 4 ఆగస్టు 2024 పేజీలు 8



బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణ పనులు..

- మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలంలో రెవెన్యూ వ్యవస్థ ఉన్నట్టా..? లేనట్టా..?
- ప్రభుత్వ స్థలం అంటూనే 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్లు..! ఫెన్సింగ్‌లు..! రోడ్డు పనులు..!
- అక్రమ షెడ్డుకు గత "మే 7న" 10 రోజుల గడువుతో 17-05-2024 వరకు నోటీసులు జారీ..
- తహశీల్దార్ జారీచేసిన నోటీసులో.. 227 పోరంబోకు 353.35 ఎకరాలుగా స్పష్టమైన నిర్ధారణ..
- 227 ప్రభుత్వ భూమిలో రూ.60 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి రెండు రోజులుగా పనులు..!
- మల్లంపేట్ లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ నిర్వాకం 170/1 ప్రభుత్వ భూమికి హెచ్ఎండిఏ అనుమతులు..
- హెచ్ఎండిఏ అనుమతులతో ప్రభుత్వ భూమి 170/1 లో నిర్మాణాలు షురూ..
- గత ఏప్రిల్ 15న జాయింట్ సర్వేకు దుండిగల్ తహశీల్దార్ మతీన్ హెచ్ఎండిఏకి లేఖ..
- పెన్ పవర్ వరుస కథనాలతో "జూలై 11న" 170/1లో తహశీల్దార్ మతీన్ సమక్షంలో హెచ్చరిక బోర్డు..
- 170/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డును మూడు సార్లు తొలగించినా..! కేసుల నమోదు శూన్యం..!
- తాజాగా రెండు రోజులుగా రేయింబవళ్ళు పనులు రెడీమిక్స్ కాంక్రీట్ లారీలతో పిల్లర్‌ల నిర్మాణం..

# ప్రభుత్వ భూముల్లో..! రేయింబవళ్ళు కబ్జా..!

## బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమిలో..! మల్లంపేట్ 170/1 సర్కారు స్థలంలో..!



227 ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణంలో చదును చేయడానికి సిద్ధంగా ఉన్న మట్టి కుప్పలు..

ప్రభుత్వ భూముల్లో రేయింబవళ్ళు యథేచ్ఛగా కబ్జాల పరంపర కొనసాగుతుంది.. సంబంధిత అధికారుల అండ ఉండాలే కానీ ఏదైనా సాధ్యమే అన్నరీతిలో నిరూపిస్తున్నారు..! కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్న ఆధునిక కాలంలో ఉన్నాం.. దుండిగల్ గండిమైసమ్మ మండలంలో "కబ్జాకు కాదేది అనర్హం" అన్న చందంగా..! చెరువులు కుంటలు, కట్టుకాలువలు, కబ్జాకు గురవుతుంటే..! ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ..! రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, హెచ్ఎండిఏ శాఖల సమన్వయ లోపంతో కబ్జాదారులకు కట్టబెడుతున్నారు.. బహుదూర్‌పల్లిలో ప్రైమార్క్ హైరైజ్ టవర్‌ల కింద బొబ్బాఖాన్ లేక్‌ఐడి నెం.2856 చెరువు నాలాను 17 గుంటలు కబ్జా.! ఇది అధికారులు తేల్చిందే..! కుడికుంట లేక్‌ఐడి నెం.2834 లో అల్లు రామనర్సయ్య ఎఫ్‌టిఎల్, బఫర్, నాలాపై అపార్ట్‌మెంట్ నిర్మాణం..!ఇది కూడా అధికారులు తేల్చిందే..! బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమి 353.35 ఎకరాలు..! నోటీసులో పేర్కొంటూ అధికారులు నిర్ధారించిందే..!227లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టింది రెవెన్యూ అధికారులే..! ఇక మల్లంపేట్ 170/1 ప్రభుత్వ భూమి అంటూ జూలై 11న తహశీల్దార్ మతీన్ సమక్షంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టారు..! అదేరోజు సాయంత్రం వరకు తొలగించారు.. వార్తా కథనాలతో జూలై 12న తిరిగి బోర్డును పెట్టారు.. మళ్ళీ బోర్డును తొలగించగా జూలై 27న మళ్ళీ బోర్డు పెట్టారు.. గత మార్చినెలలో పనులు చేస్తుండగా రెవెన్యూ అధికారులు పనులు నిలిపివేసి సర్వే చేయగా..! సదరు నిర్మాణ పనులు 170/1 ప్రభుత్వ భూమిగా తేలింది.. దీంతో 17 హెచ్ఎండిఏ అనుమతులు ఎలా జారీచేశారో..! తెలియాలంటే ఉమ్మడి సర్వే తప్పనిసరి అంటూ..! తహశీల్దార్ మతీన్ గత ఏప్రిల్ 15న హెచ్ఎండిఏకి లేఖ రాశారు.. ఆతర్వాతనే పైన పేర్కొన్న విధంగా హెచ్చరిక బోర్డులు పెట్టారు.. అక్రమ నిర్మాణ దారులు, రెవెన్యూ అధికారుల ఆదేశాలు పెడచెవిన పెట్టి.. రెండు రోజులుగా అక్కడ 227, ఇక్కడ 170/1 ప్రభుత్వ భూమిలో బరితెగించి పనులు చేస్తుంటే.. "ఎక్కడి వారు అక్కడే గప్‌చుప్" అన్నట్టుగా సంబందిత అధికారులు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 3:

-2లో



మల్లంపేట్‌లో ప్రభుత్వ భూమిలో నిర్మాణ పనులు..

## బీఆర్ఎస్ వాళ్లు చెప్పలేని పదాలతో సభలో దూషించారు.. అవి రికార్డ్ కాలేదు

- సీఎంను, తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయానన్న దానం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనను టార్గెట్ చేస్తున్నారని ఆవేదన
- తాను చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్‌లో వాడుక భాషలోనివేనని వ్యాఖ్య
- తన మాటలు ఎవరికైనా బాధ కలిగిస్తే క్షమాణలు చెబుతున్నానన్న మాజీ మంత్రి

-3 లో



## హైదరాబాద్ నడిబొడ్డున తిరుగుతున్నా... ఎక్కడకు రమ్మంటావో చెప్పు

- దానం నాగేందర్‌కు సిగ్గుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్న కౌశిక్ రెడ్డి
- బీఆర్ఎస్ శాసన సభ్యులను దానం ఇష్టం వచ్చినట్లు దూషించారని విమర్శ
- జాబ్ క్యాలెండర్‌లో ఎలాంటి వివరాలూ లేవన్న కౌశిక్ రెడ్డి

-3 లో



# ప్రభుత్వ భూముల్లో..! రేయింబవళ్ళు కబ్జా..!



మల్లంపేట్ సర్వే నెం.170/1 ప్రభుత్వ భూమిలో రేయింబవళ్ళు నిర్మాణ పనులు..



బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ స్థలంలో శనివారం జేసిబితో పనులు.



**మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, మల్కాజిగిరి ఆర్డీవో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల కబ్జాలపై..! వారానికో ప్రాంతాన్ని సందర్శించి కబ్జాలను పరిశీలిస్తున్న ఈ తరుణంలో.. దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో యధేచ్ఛగా సీసీరోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని..! మల్లంపేట్ సర్వే నెం.170/1 ప్రభుత్వ భూమిలో రేయింబవళ్ళు పనులు చేస్తున్నారని..! మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి,ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌కి సాక్ష్యాలతో సమాచారం చేర వేసినప్పటికీ..! చర్యలు లేకపోగా సమాచారం అందిస్తూ.. వార్తా కథనాలతో దృష్టికి తీసుకెళ్ళినా..! చర్యల్లేవు..! 227 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణ పనులపై వచ్చిన ఫిర్యాదులతో శనివారం తహశీల్దార్ మతీన్‌తో ప్రస్తావించగా.. పొంతనలేని వాదనతో తనపై వార్తలు రాస్తున్నావని ఫోన్‌లో నిందెలు వేస్తున్నారు.. గత కొంతకాలంగా తహశీల్దార్ మతీన్ ఫోన్‌లు ఎత్తక పోవడంతో, అదనపు కలెక్టర్, ఆర్డీవోకి విషయం తెలియ జేస్తూ.. మల్లంపేట్, బహుదూర్‌పల్లి ప్రభుత్వ భూములపై తహశీల్దార్ మతీన్‌ను వివరణ కోరగా సంబంధం లేకుండా వాదనకు దిగటం గమనార్హం..**

-

మొదటి

**పేజి తరువాయి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలంలో చర్యలు నిల్, కబ్జాలు ఫుల్..! అన్న చందంగా తయారైంది.. కబ్జాలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం, చేరవేస్తూ..! వార్తా కథనాలతో దృష్టికి తీసుకెళ్ళి నప్పటికీ..! మొక్కుబడి చర్యలతో మమాః అనిపిస్తున్నారు. మరోవైపు వార్తలు రాసిన విలేఖరులను సంబంధిత అధికారులు నిందిస్తున్నారే కానీ.. ప్రభుత్వ భూములు, చెరువులు , కట్టుకాలువలు, కాపాడటంలో విఫలం అవుతున్నారు.. అందుకు ఉదాహరణ "బహుదూర్‌పల్లి ప్రైమార్క్ 227 ప్రభుత్వ భూమి..! దొమ్మర పోచంపల్లి గ్రామం కుడికుంట చెరువులో నిర్మాణం.. మల్లంపేట్ కత్వ చెరువులో లక్ష్మి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ ఖరీదైన విల్లాలు.. అదనపు కలెక్టర్ సందర్శనతో, తహశీల్దార్ తాత్కాలిక చర్యలు.. అసలు కబ్జాలను వదిలేసి కొసర్లను కూల్చేసి చేతులు దులుపుకుంటున్నారని సర్వత్రా ఆరోపణలు వస్తున్నాయి..

## బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227లో రోడ్డు పనులు..

ప్రభుత్వ భూములే లక్ష్యంగా పంచాయతీరాజ్ శాఖ సీసీరోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు.. ఈ వ్యవహారంలో అనుభవ శాలి అయిన ఓ పంచాయతీరాజ్ ఏఈ ఈ కార్యాన్ని తలపెడుతున్నారు.. 2021లో నియోజకవర్గం అభివృద్ధి నిధులతో(సి.డి.పి) సుమారు రూ.10 లక్షల వ్యయంతో దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120/24 ప్రభుత్వ భూమిలో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టగా..! సర్కారు స్థలంలో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టారని "పెన్ పవర్" దినపత్రికలో వార్తా కథనాలు వచ్చినా.. అధికారులు నేటికీ చర్యలు తీసుకోకపోవడంతో.. పంచాయతీరాజ్ ఏఈ మరోచోట, బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో "స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు" రూ.60 లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణానికి గత రెండు రోజులుగా పట్టపగలే పనులు చేపడుతున్నారు.. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియ జేసినా పనలు యధావిధిగా కొనసాగుతున్నాయి..

## మల్లంపేట్ 170/1లో రేయింబవళ్ళు నిర్మాణ పనులు..

దుండిగల్ మండలం మల్లంపేట్‌లో హెచ్ఎండిఏ అనుమతుల మాటున..! సర్వే నెం. 170/1 ప్రభుత్వ భూమిలో గత మార్చి నుండి అక్రమంగా పనులు చేస్తుండగా.. రెవెన్యూ అధికారులు పలుమార్లు పనులు నిలివేశారు.. ఆ తర్వాత మండల్ సర్వేయర్‌తో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు.. నిర్మాణాలు చేపడుతున్న స్థలం సర్వే నెం.170/1 ప్రభుత్వ భూమిగా గుర్తించారు.. 2024 ఏప్రిల్ 15న హెచ్ఎండిఏ అధికారులకు, దుండిగల్ తహశీల్దార్ నుండి లేఖను రాశారు.. లేఖలో.. మల్లంపేట్ లక్ష్మి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్ నిర్వాహకులు హెచ్ఎండిఏ నుండి 17 అనుమతులు పొందారని..! సంబంధిత అనుమతులతో, సర్వే నెం.170/1 ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడుతున్నారు.. కావునా జాయింట్ సర్వే నిర్వహించి, సంబంధిత అనుమతుల స్థలం ఎక్కడ ఉందో స్పష్టతను నిర్ధారించాలని లేఖలో పేర్కొన్నారు.. కానీ హెచ్ఎండిఏ, రెవెన్యూ ఉమ్మడి సర్వే నిర్వహాచారో లేదో తెలియదు కానీ..! శుక్ర,శనివారాలు రెండు రోజులుగా రేయింబవళ్ళు విద్యుత్ లైట్‌లతో పనులు ఊపందుకున్నాయి.. ఈ విషయంపై పత్రికల్లో వార్తలు వచ్చినా అధికారులు మౌనం వహిస్తున్నారు..

మల్లంపేట్ 170/1 ప్రభుత్వ స్థలంలో ఆగష్టు 2న పట్టపగలే పనులు..



# ఎల్ఆర్ఎస్‌పై కలెక్టర్లకు మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు

- మూడు నెలల్లో ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ పూర్తి చేయలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించాలి
- ఎల్.ఆర్.ఎస్.పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:లక్షలాది కుటుంబాలకు లబ్ధిచేకూర్చే లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్?లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎల్.ఆర్.ఎస్. పై శనివారం నాడు జిల్లా కలెక్టర్?లతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి ఆ జిల్లా కలెక్టర్ ఆఫీసు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆగస్టు 31 నుండి అక్టోబర్ 31, 2020 వరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ఆమోదించింది. ఈ సమయంలో 25.70 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ దరఖాస్తులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోలేదని అన్నారు. మొత్తం 25.70 లక్షల దరఖాస్తుల్లో హెచ్ఎండీఏ పరిధిలో 3.58 లక్షలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో పరిధిలో 13.69 లక్షలు మరియు గ్రామ పంచాయతీల్లో 6 లక్షలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో 1.35 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుదారులు సమస్య పరిష్కారం కొరకు నాలుగు సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్నారు. ఈ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్?పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటు చేయాలి. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీ చేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్?లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు (హెల్ప్ డెస్క్?లు ) వెంటనే ఏర్పాటు చేసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ ఆథారిటీ, మున్సిపాలిటీలు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయుల సిబ్బంది, అధికారులకు శిక్షణ తక్షణమే చేపట్టాలని, ఎల్ఆర్ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమ్మైన కార్యాచరణను చేపట్టాలని, జిల్లా కలెక్టర్ లు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాలల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లేఅఔట్?ల క్రమబద్ధీకరణ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించబడిన లేఅవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందన్నారు. ఆమోదించబడిన లేఅవుట్ యజమానులకు ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి సహాయపడుతుందన్నారు.

# జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లకు వార్నింగ్ ఇచ్చిన ఆమ్రపాలి!

గ్రేటర్ హైదరాబాద్ పారిశు ద్ధ్యంపై దృష్టి సారించిన ఆమ్రపాలి

జోనల్ కమిషనర్లతో ఆమ్రపాలి టెలికాన్ఫరెన్స్

నలుగురు డిప్యూటీ కమిషర్లకు షోకాజ్ నోటీసులు!



హైదరాబాద్ పెన్ పవర్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆమ్రపాలి విధి నిర్వహణలో అలసత్వం వహించే అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోనని స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్షాకాలం నడుస్తున్నందున గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించిన ఆమ్రపాలి... కొందరు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లకు గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో ఆమె నలుగురు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. పారిశుద్ధ్యంపై సీరియస్ గా దృష్టి పెట్టకపోతే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బాధ్యులైన అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆమ్రపాలి స్పష్టం చేశారు. నగర పారిశుద్ధ్యం అంశంపై ఆమె నేడు జోనల్ కమిషనర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది నిర్ణీత సమయానికే విధులకు హాజరయ్యేలా చూడాలని, చెత్త కుండీ పాయింట్ల ఎలిమినేషన్ పై తగిన చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఏ చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చెరువుల చుట్టూ కంచెలు వేయాలని, ఇప్పటికే ఉన్న కంచెలు ఎంత దృఢంగా ఉన్నాయన్న అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

# హైదరాబాద్ నడిబొడ్డున తిరుగుతున్నా... ఎక్కడకు రమ్మంటావో చెప్పు

హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్ నడిబొడ్డున తిరుగుతున్నాను... ఎక్కడకు రమ్మంటావో చెప్పు అంటూ మాజీ మంత్రి దానం నాగేందర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ నేతలు లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డిలను ఉప్పల్‌లో ఉరికించింది మరిచిపోయావా? అని ప్రశ్నించారు. దానం నాగేందర్‌కు ప్రస్తుత ఎమ్మెల్యే పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అన్నారు. ఆయనకు సిగ్గుంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసింది కేసీఆర్ మాత్రమే అన్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేయలేదన్నారు. కేసీఆర్ ఇచ్చిన 30 వేల ఉద్యోగాలు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగ ఖాళీలతో జాబ్ వివరాలు లేవన్నారు. జాబ్ క్యాలెండర్‌పై ఎవరి సంతకం లేదన్నారు. తేదీలు, ఉద్యోగ ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు సీఎం, డిప్యూటీ సీఎం సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులపై ఇష్టమొచ్చినట్లుగా అసభ్యపదజాలంతో దూషించారని దానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దానం నాగేందర్‌కు సీఎం మైక్ ఇప్పించి తమను తిట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ఆయన సంస్కారం లేకుండా మాట్లాడారన్నారు. నిరుద్యోగుల కోసం తాము కొట్లాడుతుంటే దానం నీచమైన మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. దానం చేసిన విమర్శలన్నీ నిరుద్యోగులను ఉద్దేశించి చేసినవే అన్నారు. ఆయన బెదిరింపులకు భయపడేవాళ్లు ఇక్కడ ఎవరూ లేరన్నారు.

# బీఆర్ఎస్ వాళ్లు చెప్పలేని పదాలతో సభలో దూషించారు.. అవి రికార్డ్ కాలేదు

హైదరాబాద్ పెన్ పవర్: నిన్న అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పరుషపదజాలం ఉపయోగించిన ఎమ్మెల్యే దానం నాగేందర్ ఆ అంశంపై మరోసారి స్పందించారు. శాసన సభలో హైదరాబాద్ అభివృద్ధిపై తాను మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పదేపదే ఆటంకం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు బయటకు చెప్పలేని పదాలతో తనను దూషించారని ఆరోపించారు. వారు మాట్లాడింది మైక్‌లో రికార్డ్ కాలేదన్నారు. ముఖ్యమంత్రిని, తనను కించపరిచే విధంగా మాట్లాడటం వల్లే సహనం కోల్పోయి ఆ వ్యాఖ్యలు చేశానన్నారు. శనివారం హైదరాబాద్‌లోని ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... శాసన సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనను కావాలని టార్గెట్ చేశారన్నారు. తాను బీఆర్ఎస్ సభ్యుల పట్ల చేసిన వ్యాఖ్యలు హైదరాబాద్‌లో వాడుక భాషలోనివే అన్నారు. ఆ మాటలు ఎవరికైనా బాధ కలిగిస్తే మాత్రం క్షమాపణ చెబుతున్నానన్నారు. అధికారం కోల్పోవడం వల్ల బీఆర్ఎస్ నేతలు ఆవేదనతో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి సభ సజావుగా జరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గత పదేళ్ల కాలంలో ఏరోజూ తనలాంటి వారికి అసెంబ్లీలో మాట్లాడే అవకాశం రాలేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధికి సహకరించాలని సూచించారు. వారు తమ తీరును మార్చుకోవాలన్నారు.

# టెలికాం సంస్థలకు ట్రాయ్ కొత్త నిబంధనలు.. ఇకపై వినియోగదారులకు పరిహారం!

- **కంపెనీలకు కనీస అపరాధ రుసుమును రూ.50,000 నుంచి రూ.1 లక్షకు పెంచిన ట్రాయ్**
- **నిబంధనల ఉల్లంఘనల గ్రేడ్లను బట్టి రూ.1 లక్ష, రూ.2 లక్షలు, రూ.5 లక్షలు, రూ.10 లక్షల మేర ఫైన్**
- **ఆరు నెలల తర్వాత అమల్లోకి ట్రాయ్ కొత్త నిబంధనలు**




హైదరాబాద్ పెన్ పవర్:టెలికాం కంపెనీలు తప్పనిసరి గా పాటించాల్సిన కొత్త నిబంధనలను టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) తాజాగా విడుదల చేసింది. ఈ నిబంధనలు పాటించని కంపెనీలకు జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది.

ఇక ట్రాయ్ తీసుకొచ్చిన కొత్త సేవా నిబంధనల ప్రకారం, జిల్లా స్థాయిలో నెట్‌వర్క్ అంతరాయం కలిగితే పోస్ట్ పెయిడ్ కస్టమర్లకు అద్దెపై రిబేటు ఇవ్వాల్సి ఉంటుంది. అదే ప్రీపెయిడ్ వినియోగదారులకు అయితే కనెక్షన్ చెల్లుబాటు గడువు పెంచాలి. నెట్‌వర్క్ అంతరాయం 24 గంటలకు మించితే సర్వీసు ప్రొవైడర్లు అద్దెలో కొంత భాగాన్ని రిబేటుగా ఇవ్వాల్సి ఉంటుంది. పోస్ట్ పెయిడ్ వినియోగదార్లకు వచ్చే బిల్ సైకిల్లో వాటిని చూపించాలి. 12 గంటలకు పైగా అంతరాయం ఉన్నా అద్దెలో రిబేటు లేదా వ్యాలిడిటీ కొనసాగింపునకు దానికి ఒక రోజుగానే పరిగణించాల్సి ఉంటుంది. వారం రోజుల్లోగా నెట్వర్క్ సమస్య లేకుండా చేయాలి. ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో మాత్రమే, ఈ ప్రయోజనాలను అందించాల్సిన అవసరం ఉండదు.

**జరిమానాలు ఇలా..**

నాణ్యతా ప్రమాణాలను పాటించడంలో విఫలమైతే కంపెనీలకు కనీస అపరాధ రుసుమును రూ.50,000 నుంచి రూ.1లక్షకు పెంచింది ట్రాయ్. నిబంధనల ఉల్లంఘనల గ్రేడ్లను బట్టి రూ.1 లక్ష, రూ.2 లక్షలు, రూ.5 లక్షలు, రూ.10 లక్షల మేర జరిమానాను విధిస్తుంది. ప్రైమరీ, సెల్యులార్ మొబైల్ సర్వీసెస్, బ్రాడ్ బ్యాండ్ సేవలు, బ్రాడ్ బ్యాండ్ వైర్లెస్ సేవలకు ట్రాయ్ కొత్త నిబంధనలు అమల్లోకి వస్తాయి.

ఫిక్స్డ్ లైన్ సర్వీసు ప్రొవైడర్లు అయినా పోస్ట్ పెయిడ్, ప్రీ పెయిడ్ కస్టమర్లకు పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. తమ నెట్‌వర్క్‌లోని వైఫల్యానికి మూడు రోజుల్లోగా పరిష్కారం చూపాల్సిందే. చెల్లింపు చేసిన 7 రోజుల్లో బ్రాడ్ బ్యాండ్ సర్వీసు ప్రొవైడర్లు 98 శాతం కనెక్షన్లను యాక్టివేట్ చేయాలి. టెల్కోలు తమ వెబ్‌సైట్లలో సర్వీసు ప్రకారం (2జీ, 3జీ, 4జీ, 5జీ) జియో స్పేషియల్ కవరేజీ మ్యాప్లను వినియోగదారుల సౌకర్యం కోసం తప్పకుండా ఇవ్వాల్సి ఉంటుంది.కాగా, మరో ఆరు నెలల తర్వాత ట్రాయ్ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. సేవల నాణ్యతను మెరుగుపరచడంతో పాటు టెలికాం ఆపరేటర్ల నుండి జవాబుదారీతనం ఉండేలా చూడటమే లక్ష్యంగా కొత్త నిబంధనలను ట్రాయ్ తీసుకువస్తోంది. ఈ నిబంధనలను అమలు చేయడం ద్వారా దేశవ్యాప్తంగా టెలికాం సేవల్లో వినియోగదారుల సంతృప్తి, విశ్వసనీయతను పెంచడానికి ట్రాయ్ ప్రయత్నిస్తుంది.

# అదే విషయం అక్బరుద్దీన్ ఒవైసీ కూడా చెప్పారు

- **రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదు... నియంతృత్వ పాలన అని ఆగ్రహం**
- **జీరో అవర్ మొత్తం ఎత్తేశారని... ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని ఆగ్రహం**
- **కేసీఆర్ ను, బీఆర్ఎస్‌ను తిట్టేందుకే అసెంబ్లీని ఉపయోగించుకుంటున్నారని విమర్శ**

హైదరాబాద్ పెన్ పవర్:రేవంత్ రెడ్డిది ప్రజాపాలన కాదని, నియంతృత్వ పాలన అని... ఇంత అధ్వానంగా సభ ఎప్పుడూ జరగలేదని మజ్లిస్ శాసనసభా పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కూడా అన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నాడు ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... శాసనసభలో తమ పార్టీ గొంతు నొక్కారన్నారు. జీరో అవర్ మొత్తం ఎత్తేశారని... ప్రశ్నోత్తరాలు లేకుండా చేశారని విమర్శించారు.

సభలో చర్చలకు అవకాశం ఇవ్వడం లేదని, ప్రజాసమస్యలపై మాట్లాడుదామంటే మైక్ కట్ చేస్తున్నారని ఆరోపించారు. దీనిని ప్రశ్నిస్తే మార్షల్స్‌తో బయటకు పంపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను, బీఆర్ఎస్‌ను తిట్టేందుకే అసెంబ్లీని వినియోగించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు నెలల్లోనే రేవంత్ రెడ్డి వికృతరూపం బయటపడిందన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షమని చెబుతున్న మజ్లిస్ పార్టీ కూడా అధికార పార్టీ తీరును తప్పుబట్టిందన్నారు. రేవంత్ రెడ్డి సభానాయకుడిగా కాకుండా అటవిక రాజులా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ఇష్టారాజ్యంగా సభను తప్పుదోవ పట్టించారన్నారు. కేసీఆర్‌ను తిట్టడం... గత ప్రభుత్వంపై ఆరోపణలతోనే సభ నడిచిందన్నారు. అసెంబ్లీని కౌరవ సభలా నడిపించారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కళ్లున్న కబోధి అన్నారు. హామీలను అమలు చేయడమే లక్ష్యంగా తాము మాట్లాడామన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని తెలిపారు. అధికారంలోకి వచ్చి 8 నెలలైనా ఆరు గ్యారెంటీలు అమలు కాలేదన్నారు. అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం దారుణమన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం అబద్ధాలు చెప్పారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చాక 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని సీఎం చెప్పారని... కానీ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉద్యోగాలు ఎలా భర్తీ చేశారు? అని ప్రశ్నించారు. అబద్ధాల్లో రేవంత్ రెడ్డిని గిన్నిస్ రికార్డ్‌లోకి ఎక్కించాలని ఎద్దేవా చేశారు.

# కేరళకు భారీ సాయం ప్రకటించిన కర్ణాటక

- వాయనాడ్ బాధితులకు 100 ఇళ్లు నిర్మించిస్తామన్న సీఎం సిద్ధరామయ్య
- 'ఎక్స్' వేదికగా ప్రకటన
- ఇప్పటికే పలువురు ప్రముఖులు కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**కేరళ రాష్ట్రం వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటన యావత్తు దేశాన్ని కలిచివేసింది. ఈ ఘటనలో ఇప్పటి వరకూ 358 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ కష్టకాలంలో బాధితులను ఆదుకునేందుకు పలువురు ప్రముఖులు తమ వంతు సాయం అందిస్తున్నారు. ఇప్పటికే పలువురు సినీ తారలు, రాజకీయ నేతలు కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు అందించిన విషయం తెలిసిందే. తాజాగా కర్ణాటక ప్రభుత్వం కూడా కేరళ రాష్ట్రానికి ఆపన్న హస్తం అందించింది. కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధితులకు 100 ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రక టించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామ య్య 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్న కేరళకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. "మా మద్దతు ఉంటుందని నేను కేరళ సీఎం పినరయి విజయన్‌కు హామీ ఇచ్చాను. కర్ణాటక బాధితులకు మా ప్రభుత్వం 100 ఇళ్లను నిర్మించి ఇస్తుంది. కలిసి మేము పునర్నిర్మిస్తాము, ఆశలను పునరుద్ధరిస్తాము" అని సిద్ధరామయ్య ట్వీట్ చేశారు. కాగా, జులై 30 తెల్లవారుజామున వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 500 మందికి పైగా గాయపడ్డారు. ఈ విపత్తు తర్వాత 300 మంది ఆచూకీ లేకుండా పోయారు. విధ్వంసం మధ్య రెస్క్యూ సిబ్బంది అవిశ్రాంతంగా పనిచేస్తోంది. ధ్వంసమైన ఇళ్లు, భవనాల శిథిలాల గుండా బృందాలు బాధితుల కోసం వెతుకుతున్నాయి.

# నేడు విదేశాలకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**పద్నాలుగు రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలలో పర్యటన**

**సీఎంతో పాటు వెళ్లనున్న సీఎస్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి**

**ఆగస్టు 14 వరకు విదేశాల్లోనే సీఎం రేవంత్ రెడ్డి బృందం**



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళు తున్నారు. ఆయన పద్నాలుగు రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలలో పర్యటించనున్నారు. అగస్టు 14వ తేదీ వరకు ఆయన విదేశాల్లో ఉంటారు. ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెళుతున్నారు. ఈరోజు నుంచి 9వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్, శాన్ ఫ్రాన్సిస్కో నగరాల్లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. అమెరికాలో పలువురు వ్యాపారవేత్తలతో ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. సీఎం బృందం ఇవాళ నేరుగా న్యూయార్క్ వెళుతుంది. 4వ తేదీన న్యూజెర్సీలో పర్యటించనుంది. 5న న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ అవుతారు. మరోవైపు, ఆగస్టు 5న మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా అమెరికా వెళ్లనున్నారు.

# స్కూల్‌కి వెళ్లే మూడ్ లేక పాఠశాలకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్ పంపిన బాలుడు



**హైదరాబాద్ పెన్ పవర్:**శుక్రవారం ఢిల్లీలోని ఓ ప్రైవేటు పాఠశాల సహా మొత్తం మూడు స్కూళ్లకు వచ్చిన బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వ్యవహారానికి సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడించారు. దక్షిణ ఢిల్లీలోని గ్రేటర్ కైలాశ్ ప్రాంతంలో ఉన్న ఒక ప్రైవేట్ స్కూల్‌కు చెందిన 14 ఏళ్ల బాలుడిని అనుమానితుడిగా గుర్తించామని చెప్పారు. స్కూల్‌కు వెళ్లే మూడ్ లేక బాలుడు ఈ పని చేశాడని వివరించారు. దర్యాప్తులో బాలుడు ఈ విషయాలను ఒప్పుకున్నాడని వివరించారు. తాను పంపిన ఈ-మెయిల్ నమ్మదగినదిగా ఉండేందుకు మరో రెండు స్కూళ్లకు కూడా మెయిల్స్ పంపించినట్టు ఒప్పుకున్నాడని వివరించారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు రాబట్టేందుకు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా శుక్రవారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ పాఠశాలకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో స్కూల్ అంతా క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రమాదం లేదని తేల్చారు. అర్ధరాత్రి సమయంలో పాఠశాలకు మెయిల్ వచ్చిందని, పాఠశాల ఆవరణలో బాంబు పెట్టినట్లు ఈ-మెయిల్‌లో పేర్కొన్నారని అధికారులు పేర్కొన్నారు. బాంబు స్క్వాడ్ బృందం క్షుణ్ణంగా తనిఖీ చేసి ఏమీ లేదని తేల్చిందని వివరించారు. ఈ ఘటనపై తదుపరి విచారణ జరుగుతోందని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

# ఒకేరోజు రూ.1.25 లక్షల కోట్లు నష్టపోయిన అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్

**అమెజాన్ షేర్లు కుంగడంతో తగ్గిన బెజోస్ సంపద**

**శుక్రవారం 13 శాతం క్షీణించిన అమెజాన్ షేర్లు**

**తగ్గిన అమెజాన్ త్రైమాసిక ఆదాయం**




**హైదరాబాద్ పెన్ పవర్:**అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ సంపద నిన్న (శు క్రవారం) ఒకేరోజు 21 బిలియన్ డాలర్ల మేర క్షీణించింది. మన కరెన్సీలో ఇది దాదాపు రూ. 1.25 లక్షల కోట్లు. అమెజాన్ షేర్లు కుంగడంతో ఆ కంపెనీ మార్కెట్ వ్యాల్యూ తగ్గడంతో పాటు బెజోస్ సంపద క్షీణించింది. స్వల్పకాలిక లాభాలపై దృష్టి పెట్టడం తగ్గించి కృత్రిమ మేధస్సుపై భారీ మొత్తంలో ఖర్చు చేయాలని యోచిస్తున్నట్లు జెఫ్ బెజోస్ ఇటీవల ప్రకటించారు. బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం అమెజాన్ షేర్లు శు క్రవారం 13 శాతం మేర పడిపోయాయి. దీంతో బెజోస్ నికర సంపద 185.3 బిలియన్ డాలర్లకు పడిపోయింది. 2019 ఏప్రిల్ 4న ఆయన తన భార్యకు విడాకులు ప్రకటించడంతో ఆ రోజు ఆయన సంపద భారీగా క్షీణించింది. ఆ తర్వాత 2022 ఏప్రిల్ నెలలో అమెజాన్ షేర్లు 14 శాతం పడిపో యాయి. ఆ తర్వాత ఒక్కరోజులో ఇంత మొత్తంలో క్షీణించడం ఇదే మొదటిసారి. గురువారం అమెజాన్ రెండో త్రైమాసికం ఆదాయాన్ని అంచనాల కంటే తక్కువగా నివేదించింది. అమెజాన్ గ్రూప్‌లో బలమైన క్లౌడ్ కంప్యూటింగ్ వ్యాపారంలో క్షీణత ప్రభావం పడింది. అమెజాన్‌తో పాటు ఎన్‌విడియా కార్ప్, టెస్లా ఇంక్ కంపెనీల షేర్లు కూడా ఇటీవలి గరిష్టాల నుంచి 20 శాతం క్షీణించాయి. అయితే ఈ రెండు కంపెనీల షేర్లు కూడా ఏడాది ప్రాతిపదికన చూస్తే లాభాల్లోనే ఉన్నాయి.

# హైదరాబాద్‌కు వరదలొస్తే.. హుస్సేన్ సాగర్‌లో భారత సైన్యం ఏం చేసిందంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:**వరదలు ముంచెత్తినప్పుడు సహాయక బృందాలు పడే కష్టం, బాధితులకు చేసే సాయం వెలకట్టలేనిది. మరీ ముఖ్యంగా ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలు రాత్రింబవళు తేడా లేకుండా సహాయక చర్యల్లో తలమునకలై బాధితులకు ఆపన్న హస్తం అందించడాన్ని ఎన్నో సందర్భాల్లో చూశాం. వయనాడ్ బాధితులకు భారత సైన్యం ఎంత అండగా నిలుస్తుందో చూస్తూనే ఉన్నాం. విపత్తుల సందర్భంలో బయటపడేయటంలో ముందుండే ఎన్డీఆర్ఎఫ్, డీఆర్ఎఫ్ బృందాలతో పాటు తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ హుస్సేన్ సాగర్?లో ఆగస్టు 2న శు క్రవారం ఫ్లడ్ రిలీఫ్ ఎక్సర్?సైజ్ నిర్వహించాయి. ఈ మాక్ డ్రిల్?కు "ఎక్సర్?సైజ్ రాహత్" అని పేరు పెట్టారు. వరద సహాయక చర్యల్లో ఎవరి పాత్ర ఏంటో, బాధ్యతలు ఏంటో వివరిస్తూ ఈ మాక్ డ్రిల్ సాగింది. తెలంగాణ రాష్ట్రంలో వరదలు సంభవిస్తే సహాయక బృందాలు ఎంత ముమ్మరంగా సహాయక చర్యల్లో భాగం అవడానికి సిద్ధంగా ఉన్నారో "రాహత్"లో కళ్లకు కట్టినట్టు చూపించారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలు కూడా 'రాహత్'లో అదరగొట్టాయి.
వరదల్లో చిక్కుకున్న బాధితులను ఎలా కాపాడతారో ప్రాక్టికల్?గా చేసి చూపించారు. హుస్సేన్ సాగర్?లో "ఎక్సర్?సైజ్ రాహత్" నిర్వహించినట్లు భారత సైన్యం ప్రకటన విడుదల చేసింది. సమాచారం ఇస్తే చాలు సహాయక చర్యల్లో భాగం కావడానికి, బాధితులకు అండగా నిలవడానికి ఆర్మీ బలగాలు హైదరాబాద్?లో సిద్ధంగా ఉన్నాయి. రాష్ట్ర స్థాయి టాస్క్ ఫోర్స్ కూడా సహాయక చర్యల్లో భాగం కావడానికి సిద్ధంగా ఉంది. భారత సైన్యం నిర్వహించిన "ఎక్సర్?సైజ్ రాహత్" కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి, మేజర్ జనరల్ రాకేశ్ మొనోచా, బైసన్ డివిజన్ జనరల్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# ఈ వానా కాలంలో.. వేడివేడిగా ఈ చైనీస్ వెజ్ ఫుడ్ ట్రై చేయండి.. సూపర్ గా ఉంటుంది..!



**హైదరాబాద్ పెన్ పవర్:**వర్షాకాలం అంటేనే ఏదో బద్దకం.. మంకుగా ఉంటుంది. వాతావరణం కూడా కూల్ గా ఉంటుంది. ఇలాంటి కాలంలో వేడి వేడిగా చైనీస్ వంటకాల్లో.. వెజ్ ఫుడ్ తింటే ఆ టేస్ట్ వేరు.. ఆ మజా వేరు.. అలాంటి చైనీస్ వెజిటేరియన్ ఫుడ్ వైరటీలు ఏంటో తెలుసుకుందామా.. టేస్ట్ చేద్దామా

**హక్కా నూడుల్స్:** వాతావరణం చల్లగా ఉండి.. సాయంత్రం హక్కా నూడిల్స్? చైనీస్? వంటకం ఎంతో టేస్టీగా ఉంటుంది. దీనిని కూరగాయలతో తయారు చేస్తారు. క్యారట్?, బెండకాయ, బీరకాయ, ఇలా ఏ కూరనైనా నూడిల్స్? మాదిరిగా కట్?చేసి నూనెలో వేయించి.. దానిలో కారం.. ఉప్పు, మసాలా వేయాలి. ఆతరువాత సన్న కారపూస .. ఉల్లిగడ్డ తరుగు, నిమ్మరసం చల్లి... తింటే వర్షాకాలం.. వేడి వేడిగా తింటే ఆ అనుభూతి వేరుగా ఉంటుటుంది.

**చిల్లీ పనీర్ :**ఇండో–చైనీస్ వంటకాల్లో చిల్లీ పనీర్ సూపర్? వంటకాల్లో ఒకటి. స్పైసీ మరియు టాంగీ సాస్‌లో పనీర్ క్యూబ్‌లతో తయారు చేస్తారు. వీటిపై ఇది పచ్చి బెల్ పెప్పర్స్, వెల్లుల్లి, అల్లం, పచ్చి మిరపకాయలు, సోయా సాస్ , మసాలా దినుసుల మిశ్రమాన్ని మిక్స్? చేయాలి . ఇది ఫ్రైడ్ రైస్ మరియు నూడుల్స్‌తో కూడా బాగుంటుంది.

**వెజ్ మంచూరియన్ :** భారతదేశంలో చైనీస్ ఆహార ప్రియులు అధికంగా ఉన్నారు. న్యుడిల్స్, మంచూరియా, ఫ్రైడ్ రైస్ వంటి వాటికీ స్పెషల్ టెస్టుని అద్దారు. మీరు శాకాహారులైతే.. రెస్టారెంట్ స్టైల్ లో రుచికరమైన వెజ్ మంచూరియాను ఇంట్లోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు.. ఈవెజ్ వెజ్ మంచూరియాను అలాగే చిరు తిండిగా తినవచ్చు.. లేదా ఫ్రైడ్ రైస్, నూడుల్స్‌తో కలిపి ఆస్వాదించవచ్చు.

**స్ప్రింగ్ రోల్స్:** చైనీస్ వంటకాలలో , స్ప్రింగ్ రోల్స్ అంటే సన్నగా చుట్టబడిన స్థూపాకార పేస్ట్రీ లోపల క్యాబేజీ మరియు ఇతర కూరగాయల పూరకాలతో కూడిన రుచికరమైన రోల్స్. చైనాలోని మెయిన్‌ల్యాండ్‌లో స్ప్రింగ్ ఫెస్టివల్ సమయంలో వీటిని సాధారణంగా తింటారు, అందుకే ఈ పేరు వచ్చింది. మాంసం రకాలు, ముఖ్యంగా పంది మాంసం కూడా ప్రసిద్ధి చెందాయి.

**షెజ్వాన్ ఫ్రైడ్ రైస్:** షెజ్వాన్ ఫ్రైడ్ రైస్ అనేది ఇండో చైనీస్ వంటకాల నుండి ఒక ప్రసిద్ధ ఫ్రైడ్ రైస్ రకం. ఇది చాలా ప్రజాదరణ పొందింది %ఽ% ఇండో–చైనీస్ రెస్టారెంట్లలో అత్యధికంగా ఆర్డర్ చేయబడింది. సాధారణ ఫ్రైడ్ రైస్ కాకుండా, షెజ్వాన్ ఫ్రైడ్ రైస్ అల్లం, వెల్లుల్లి, సోయా సాస్ %ఽ% రెడ్ చిల్లీ పేస్ట్ యొక్క పగిలిపోయే రుచులతో వేడి కారంగా ఉంటుంది.

**వేడి మరియు పుల్లని సూప్:** వర్షాకాలంలో వేడి వేడిగా ఏదైనా తీసుకోవాలని అంతా ప్లాన్ చేసుకుంటారు. ఇందులో మనకు ముందుగా గుర్తుకు వచ్చేది చాయ్.. ఆ తర్వాత కొంత హాట్ అండ్ సోర్ సూప్. ఇది మిమ్మల్ని వెచ్చగా ఉంచుతుంది. అంతేకాదు ఇది చాలా రుచిగా రూడా ఉంటుంది. ఇది తయారు చేయడం చాలా సులభం. చాలా కూరగాయలతో నిండిన ఈ సూప్ మిమ్మల్ని సంతృప్తిగా ఉంచుతుంది. ఈ సూప్ పెద్దలు, పిల్లలు ఇద్దరూ చాలా ఇష్టపడతారు. రైనీ సీజన్?లో ఈరెసిపి చాలా టేస్టీగా ఉంటుంది. నూడుల్స్ తో సర్వ్ చేయవచ్చు.

**గోబీ మంచూరియన్:** రెస్టారెంట్లకు వెళ్లే చాలా మంది మెనూ చూడగానే ఎర్రగా కనిపించే గోబీ మంచూరియా వైపు మనసు లాగేస్తుంది. పైగా అవి విపరీతమైన టేస్టుతో కరకరలాడతాయి. అందువల్ల అదే కావాలని ఆర్డర్ ఇచ్చేస్తారు చాలా మంది. ఐతే ఇళ్లలో సొంతంగా దాన్ని తయారుచేసే అది రెస్టారెంట్లలో లాగా అంత టేస్ట్ రాదు. ఎందుకో అని మనం అనుకుంటాం. కారణం కొన్ని సీక్రెట్స్ మెయింటేన్ చేస్తారు.

**హనీ చిల్లీ బంగాళదుంపలు :** ఇండో చైనీస్ రెసిపీ హనీ చిల్లీ పొటాటో. తీయతీయగా కారంకారంగా ఉండే ఈ రెసిపీ హనీ చిల్లీ బంగాళదుంపలు. ఇవి అత్యంత ప్రసిద్ధమైన వాటిలో ఒకటి . తియ్యగా కారంగా ఉండే సాస్‌లో పూసిన బంగాళాదుంప కర్రలను సూచిస్తాయి. స్టార్టర్స్ లాగా బాగుంటుంది, ఫ్రైడ్ రైస్ లోకి సైడ్ డిష్ లాగా కూడా చాలా బాగుంటుంది

# రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. ప్రయాణంలో ఆరోగ్యసమస్యలు వస్తే వెంటనే ట్రీట్‌మెంట్?




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రయాణికులకు గుడ్ న్యూస్. ..రైలు ప్రయాణాల్లో మీకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ అదిరిపోయే సర్వీస్ ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇండియాలో చాలామంది తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు రైళ్లలో ప్రయాణాలు చేస్తుంటారు. అయితే రైలు ప్రయాణం చేసేటప్పుడు ప్యాసింజర్లకు అప్పుడప్పుడు ఆరోగ్యపరంగా చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. వీటన్నిటినీ పరిష్కరించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ రైల్‌మదద్ సేవను ప్రారంభించింది.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సేవలందించేందుకు భారతీయ రైల్వే సరికొత్త ఆఫర్లను తీసుకొస్తోంది. రైళ్లలో ప్రయాణికుల కోసం భారతీయ రైల్వే వైద్య సేవలను అందించేందుకు ప్లాన్? చేసింది. రైలులో ప్రయాణించేటప్పుడు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు రైల్వే టీటీని సంప్రదించాలని రైల్వే శాఖ తెలిపింది. ఆన్? కాల్? సర్వీస్? ద్వారా సెంట్రల్? రైల్వే డాక్టర్లు వైద్య సేవలు 24 గంటలు అందచేయనున్నారు. ఈ మధ్య కాలంలో రైలులో ప్రయాణించేటప్పుడు కొంతమంది ఆరోగ్య పరంగా సమస్యలు ఎదుర్కొన్నారు.

రైల్వే ప్రయాణికులకు ఆరోగ్య సమస్య వస్తే.. టీటీఈ ని సంప్రదిస్తే.. టీటీఈ నెక్ట్? రైల్వే స్టేషన్? మేనేజర్? కు సమచారమిస్తారు. వచ్చే రైల్వే స్టేషన్? లో వైద్య బృందాన్ని సిద్దంగా ఉంటుంది. బాధితులకు వైద్యసహాయం తక్షణం అందిస్తారు. డాక్టర్లతో పాటు పారామెడికల్? సిబ్బంది కూడా ఉంటుంది.

ఇటీవల జరిగిన ఒక సంఘటనలో రైలు నంబర్ (22114) కొచ్చువేలి–ఎల్‌టిటి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో మడ్‌గావ్ నుండి ఎల్‌టిటికి ప్రయాణిస్తున్న ప్రయాణికుడికి గుండె నొప్పి వచ్చింది. అతని బంధువులు రైల్‌మదద్ ద్వారా సహాయం కోసం విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెం ట్‌తో పాటు వైద్య బృందం సకాలంలో సహాయాన్ని అందించారు. ఆ ప్రయాణికుడికి సకాలంలో వైద్య సహాయం అందడంతో ప్రమాదం తప్పింది.మరో ఘటనలో జూన్? 6 వ తేదీన ( 17412 )కొల్హాపూర్–ముంబై మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్‌లో ఓ మహిళ పురిటి నొప్పులతో బాధపడింది. దీంతో సమాచారం అందుకున్న రైల్వే అధికారులు కర్జాత్ స్టేషన్‌లో ఒక వైద్య బృందం సిద్ధంగా ఉంది, అక్కడ మహిళను ఆసుపత్రికి తీసుకువెళ్లారు, అక్కడ ఆమె ఆరోగ్యకరమైన ఆడ శిశువుకు జన్మనిచ్చింది.

ఈ ఏడాది(2024) జూన్? 1 వతేదీ నుంచి జులై 31 వరకు మొత్తం 2వేల 19 మంది రైల్వే ప్రయాణికులకు డాక్టర్ ఆన్ కాల్ బృందాలు వైద్య సహాయం అందించినట్టు రైల్వే అధికారులు తెలిపారు. ఇందులో నాగ్‌పూర్ డివిజన్‌లో 815 మంది ప్రయాణికులు, భుసావల్ డివిజన్‌లో 587 మంది ప్రయాణికులు, 297 మంది ప్రయాణికులు ఉన్నారు. పూణే డివిజన్‌లో, షోలాపూర్ డివిజన్‌లో 236 మంది, ముంబై డివిజన్‌లో 84 మంది ప్రయాణికులు ఉన్నారు.

# ఫోన్ చూడనివ్వనందుకు పేరెంట్స్‌పై పిల్లలు కేసు: కోర్టుకెక్కిన తల్లిదండ్రులు



**హైదరాబాద్ పెన్ పవర్:**యూత్..అతి సున్నిత స్వభావం ఇండోర్ లో తల్లిదండ్రులను కోర్టుకు ఎక్కించింది. స్క్రీన్ టైమ్ ను పరిమితం చేసినందుకు పేరెంట్స్ పై కేసు పెట్టారు ఇద్దరు పిల్లలు. మొబైల్ ఫోన్, టీవీని ఎక్కువగా చూడటంపై తల్లిదండ్రులు ఆంక్షలు పెట్టడం, తల్లిదండ్రులు ఎప్పుడూ తిట్టడం వంటి కారణాలతో అక్కాతమ్ముడు కలిసి పోలీస్ స్టేషన్ లో వారి పేరెంట్స్ పై కేసు ఫిర్యాదు చేశారు. ఈ విచిత్రమైన సంఘటన మధ్యప్రదేశ్ లోని ఇండోర్ పట్టణంలో చందన్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. నేరారోపణలకు 7 సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

మొబైల్ ఫోన్ చూడొద్దు.. టీవీ చూడొద్దంటూ తమను రోజూ తల్లిదండ్రులు ఆంక్షలు పెడుతూ , తిడుతున్నారని 21 ఏళ్ల అమ్మాయి, 8ఏళ్ల తమ్ముడితో ఇండోర్ లోని చందన్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంప్లెయింట్ స్వీకరించిన పోలీసులు వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేశారు. నేరం రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. అయితే తల్లిదండ్రులు పిల్లల నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2021 అక్టోబర్ 25న పిల్లలు తల్లిదండ్రులపై ఫిర్యాదు చేయగా.. అప్పటి నుంచి పిల్లలు వారి అత్త దగ్గర ఉండటం విశేషం.స్థానిక మీడియా ప్రకారం.. పిల్లల ఫిర్యాదు తీసుకున్న పోలీసులు జువైనల్ యాక్ట్ కింద పేరెంట్స్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లాకోర్టులో తల్లిదండ్రులు విచారణ ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే తల్లిదండ్రులు హైకోర్టులో సవాల్ చేశారు. విచారణ అనంతరం జిల్లా కోర్టులో తల్లిదండ్రులపై ప్రారంభమైన విచారణపై హైకోర్టు మధ్యంతర స్టే విధించింది.

న్యాయవాది ధర్మేంద్ర చౌదరి ప్రకారం.. తల్లిదండ్రులు హైకోర్టులో దాఖలు చేశారు. 2021 అక్టోబర్ 25 న పోలీసు స్టేషన్ లో తల్లిదండ్రులు తిట్టారని.. కొన్నిసార్లు మొబైల్ వాడినందుకు కొట్టారని పిల్లలు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారని చెప్పారు. దీంతో తమపై జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద పోలీసులు కేసు నమోదు చేశారని తల్లిదండ్రులు కోర్టుకు తెలిపారు.

# గర్భిణీ స్త్రీలు వరలక్ష్మీ వ్రతం చేసుకోవచ్చా.. పండితులు ఏమంటున్నారు..



**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రావణ మాసం.. నోముల మాసం సోమవారం ( ఆగస్టు 5)న ప్రారంభం కానుంది. శ్రావణమాసంలో ముత్తైదువులు అందరూ వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తారు. ఈ ఏడాది( 2024) వరలక్ష్మీ వ్రతం ఆగస్టు 16 వచ్చింది. అయితే అయితే గర్భిణీలు వరలక్ష్మీ వ్రతం చేయవచ్చా అనే సందేహం చాలా మందికి వస్తుంది. ఈ విషయంలో పండితులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం. . .శ్రావణమాసం ఎంతో పవిత్రమైనది. శ్రావణ మాసం వచ్చిందంటే చాలు పండగ వాతావరణం ఏర్పడుతుంది.. ఈ శ్రావణ మాసంలో మహిళలందరూ చాలా రకాలైనటువంటి నోములు, వ్రతాలు చేసుకుంటారు. ఇది ఎంతో శుభకరం అని వారు భావిస్తారు.లక్ష్మీదేవిని పూజించడం ద్వారా వారికి సకల సంపదలు కలుగుతాయని నమ్మకం. వరలక్ష్మీ వ్రతం చేయడం వల్ల ఆర్థికంగా కూడ ఎటువంటి సమస్యలు రావని నమ్మకం. అంతేకాకుండా వారి భర్త ఆరోగ్యం పిల్లల ఆరోగ్యం కూడా బాగుండాలని స్త్రీలు ఉపవాసాలు ,వ్రతాలు చేస్తారు. అయితే గర్భిణీ స్త్రీలు కూడా నిస్సంకోచంగా వరలక్ష్మీ వ్రతాన్ని చేయవచ్చని ఆధ్యాత్మిక పండితులు చెబుతున్నారు.సాధారణ మహిళలు చేసిన విధంగానే వరలక్ష్మీ వ్రతాన్ని గర్భిణి స్త్రీలు కూడా చేసుకోవచ్చు.అయితే గర్భిణీ స్త్రీలు ఉపవాసం ఉండకూడదని, ఉపవాసంతో వ్రతం చేయడం వల్ల వారి కడుపులో పెరిగే బిడ్డ పై ప్రభావం పడుతుందని, గర్భిణీ స్త్రీలు పూజ అనంతరం అమ్మవారికి పెట్టిన నైవేద్యాన్ని స్వీకరించి ఈ వ్రతాన్ని ఆచరించుకోవచ్చని పండితులు చెబుతున్నారు.కానీ పిల్లలకు జన్మనిచ్చి 22 రోజుల వ్యవధి దాటని వారు మాత్రం ఈ వ్రతం ఆచరించకూడదని పండితులు చెబుతున్నారు.అయితే వరలక్ష్మీ వ్రతం చాలా నిష్టతో కూడుకున్నది. అదే విధంగా పని ఎక్కువగా ఉంటుంది. ఇల్లు అంత శుభ్రం చేసుకోవడం రకరకాల నైవేద్యాలు ,పిండి వంటలు చేయడము ఇవన్నీ కూడా కొంత శ్రమతో కూడుకున్నవి. కాబట్టి గర్భిణీ స్త్రీలు కొద్దిగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మీరు మీ ఇంట్లో వాళ్ల సహాయంతో వరలక్ష్మీ వ్రతాన్ని పూర్తి చేసుకోవచ్చు. ఆ తల్లి చల్లని దీవెనలు మీకు ఎప్పటికీ ఉంటాయని పండితులు చెబుతున్నారు.

## బీఎస్ఎన్ఎల్ వాడుతుంటే పండగ చేస్కోండి.. ఎందుకంటే..




**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ తెలుగు రాష్ట్ర యూజర్లకు శుభవార్త చెప్పింది. నెట్‌వర్క్ అప్‌గ్రేడ్ పాలసీలో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో 5జీ– రెడీ సిమ్ కార్డ్స్‌ను బీఎస్ఎన్ఎల్ అందుబాటులోకి తీసుకొచ్చింది. మెరుగైన, వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో బీఎస్ఎన్ఎల్ 5జీ సిమ్ కార్డ్స్‌ను విడుదల చేశారు. బీఎస్ఎన్ఎల్ స్టోర్స్‌కు గానీ బీఎస్ఎన్ఎల్ ఆథరైజ్డ్ డీలర్స్‌ను సంప్రదించి గానీ ఈ 5జీ సిమ్ తీసుకోవచ్చు. 4జీ నుంచి 5జీకి త్వరితగతిన అప్ గ్రేడ్ చేస్తామని బీఎస్ఎన్ఎల్ తెలిపింది. ప్రస్తుతానికి బీఎస్ఎన్ఎల్ నుంచి 4జీ సేవలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.ఇక.. బీఎస్ఎన్ఎల్ విడుదల చేసిన 5జీ సిమ్ లుక్ చూస్తే గతంలో ఉన్న సిమ్స్ కంటే భిన్నంగా ఉంది. భారత త్రివర్ణ పతాకంలోని మూడు రంగులతో 5+ READY అక్షరాలను డిజైన్ చేశారు. మిగతా సిమ్స్‌లానే మూడు సైజుల్లో సిమ్‌ను తీసుకొచ్చారు. రెగ్యులర్, మైక్రో, నానో సైజుల్లో సిమ్ ఉంది. ఇప్పటికైతే బీఎస్ఎన్ఎల్ దేశంలో ఎక్కడా 5జీ సేవలను అందించడం లేదు. బీఎస్ఎన్ఎల్ 5జీకి అప్?గ్రేడ్ అయిన అనంతరం ఇప్పుడు 5జీ సిమ్ తీసుకున్న వారికి ఆటోమేటిక్?గా అప్?గ్రేడ్ అయ్యే అవకాశం ఉంది. కొత్త సిమ్ కార్డ్ అవసరం లేకుండా ప్రస్తుతం తీసుకునే 5+ READY సిమ్ కార్డ్‌తో 5జీ స్పీడ్ ఇంటర్నెట్?ను పొందొచ్చు. అయితే.. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సిమ్ వాడుతున్న ప్రీపెయిడ్ యూజర్లకు 5+ READY కు అప్?గ్రేడ్ చేసుకునే అవకాశం ఉందో, లేదో ప్రస్తుతానికి ఎలాంటి సమాచారం లేదు.

## అద్భుతమా.. మహా అద్భుతమా..! ....ఆదివారం.. ఆషాఢ అమావాస్య.. పుష్యమి నక్షత్రం

**హైదరాబాద్ పెన్ పవర్:**అరుదైన ఎన్నో ఆధ్యాత్మిక సాధనలు ఈ శ్రీక్రోధినామసంవత్సరం తీసుకువస్తోంది. వీటిలో ఆగస్టు 4వ తేదీన అరుదైన అవకాశం వస్తోంది. ఆషాఢమాసం... ఆదివారం .... అమావాస్య.. పుష్యమి నక్షత్రంలో రానుంది. ఈరోజు చాలా పవర్?ఫుల్? రోజు. సూర్యునికి ఇష్టమైన ఆదివారం నాడు, అమావాస్య రావడం చాలా అరుదు. అందులోనూ పుష్యమీ నక్షత్రం కలిసి వస్తున్నాయి. ఈ మహిమోపేతమైన రోజును మహాపురాణాలు ఈ విధంగా చెబుతున్నాయి.ఈ ఏడాది 3 ఆగస్టు 2024 శనివారం మధ్యాహ్నం 3:31 గంటలకు అమావాస్య తిథి ప్రారంభమవుతుంది. మరుసటి రోజు 4 ఆగస్టు 2024 ఆదివారం మధ్యాహ్నం 3:54 గంటల వరకు ఉంటుంది. ఇదే రోజున పుష్యమి నక్షత్రం మధ్యాహ్నం 1:26 గంటల వరకు ఉంటుంది. ఈ రోజు ఎవ్వరిని హింసించడం కాని ..ఎవ్వరిని ఇబ్బందిపెట్టడం చెయ్యకండి. కోరి కష్టాలు తెచ్చిపెట్టుకున్నట్టే అవుతుందిపుష్యమి లేదా ఆరుద్రా లేదా పునర్వసు నక్షత్రాలలో ఏదో ఒకటి అమావాస్యలో వస్తే అది పితార్చనలకు మహాపర్వదినం. ఆ రోజున అర్పిస్తే పితృదేవతలు 12 సంవత్సరాలు తృప్తి చెందుతారు అని పురుషోత్తమ పురాణమైనటువంటి విష్ణుపురాణం చెబుతోంది.

షాఢమాసం అమావాస్య (ఆగస్టు4) రోజున పెద్దలకు పిండప్రదానం, తిలతర్పణాదులు చేయాలి. ఇవి చేయలేని వారు కనీసం గోసేవ చేసుకోవాలి. తమకు దగ్గరలో ఉన్న గోశాలకు వెళ్ళి, తమ పెద్దలను పేరు పేరునా తలచుకొని ఆవులకు మేత వేస్తే పిండతర్పణాదులు చేసిన ఫలం వస్తుంది. సాధారణంగా పితరుల అర్చన చేయడానికి కొన్ని నియమాలు, నిషేధాలు ఉన్నాయి.

# వ్యవసాయం: వరి విత్తడంలో ...కలుపు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే..

**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ వ్యాప్తంగా సాగు చేస్తున్న పంటల్లో వరి ప్రధానమైనది. వానాకాలంలో అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటల్లో ముఖ్యమైనది. దేశ వ్యాప్తంగా వానాకాలం... యాసంగిలో వరి విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ఇంతటి ప్రధానమైన పంటలో అధిక దిగుబడులు సాధించడానికి విత్తన ఎంపిక మొదలు నేల తయారీ, పచ్చిరొట్ట వేయటం, ఎరువులు, చీడపీడల నివారణ లాంటి విషయాల గురించి రైతులు అవగాహన ఏర్పరుచుకోవాలి. వరి పంటను సాగు చేసే రైతులు విత్తే వరిలో కలుపు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలుసుకుందాం.

. .

నేరుగా విత్తే వరిలో దుక్కిలో నేరుగా విత్తడంతో ... రైతులు తొలకరి వర్షాలు పడిన వెంటనే లేదా కాలువలో నీరు వచ్చిన వెంటనే పొలం దుక్కి దున్ని విత్తనాలను నేలలో నాటి వర్షాధారంగా లేక ఆరుతడి పంటగా సాగుచేస్తూ కాలువల ద్వారా నీరు అందుబాటులోకి వచ్చిన తర్వాత మాగాణి వరిగా సాగుచేస్తారు. ఈ పద్ధతిలో రసాయనాలతో కలుపు నిర్మూలన మూడు దశల్లో చేయాలి.

**విత్తడానికి ముందు :** పొలంలో తుంగ, గరిక, దర్భగడ్డి, బొంత, ఊద వంటి మొండి జాతి కలుపు మొక్కలు ఎక్కువగా ఉన్నప్పుడు, తొలకరి వర్షాలు పడి, కలుపు ఏపుగా పెరుగుతున్నప్పుడు ఒక లీటరు నీటికి 5 మి.లీ. పారాక్వాట్ 24 శాతం రసాయనాన్ని లేదా గ్లూఫోసినేట్ 13.5 శాతం ద్రావకం 4 మి.లీ. లను ఒక లీటరు నీటికి కలిపి ఎక్కడ కలుపు ఉంటే అక్కడ పిచికారి చేయాలి. ఈ మందు స్ప్రే చేసిన 10- నుంచి 15 రోజుల తర్వాత పొలం దున్ని వరి విత్తుకోవచ్చు.

**విత్తిన 1-2 రోజుల్లోపు :** వరి విత్తిన వెంటనే లేదా 1-2 రోజుల్లోపు తేమ ఉన్నప్పుడు ఎకరాకు ఒక లీటరు పెండిమిథాలిన్ 30శాతం(స్టాంప్, పెండిస్టార్) లేదా 700 మి.లీ. పెండిమిథాలిన్ 38.7శాతం ద్రావకం లేదా 400 మి.లీ. ప్రెటిలాక్లోర్ 50 శాతం (రీఫిట్, ఎరేజ్) 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలి.

**విత్తిన 15 నుంచి 20 రోజుల మధ్య :** ఏ కారణం చేతనైన విత్తిన వెంటనే కలుపు మందులు (స్ప్రే చేయకపోతే పొలంలో ఊద వంటి గడ్డి జాతి మొక్కలు ఉంటే ) ఎకరాకు 400మి.లీ. సైహాలోఫాప్



బుటైల్ 10శాతం (క్లించర్, రాప్ అప్) 200 లీ. నీటిలో కలిపి స్ప్రే చేయాలి. గడ్డి జాతి, వెడల్పాకు కలుపు మొక్కలు ఉంటే ఎకరాకు 100 మి.లీ. బిస్పైరిబాక్ సోడియం 10శాతం (నామినీ గోల్డ్, తారక్) 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 15- నుంచి 25 రోజుల మధ్య పిచికారి చేయాలి.

విత్తిన నెల రోజుల తర్వాత : పొలంలో వెడల్పాకు కలుపు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరాకు 400 గ్రా. ..2:4-డి సోడియం సాల్టు 80శాతం (ఫెర్నాక్సోన్, గ్రీనోక్సన్, క్లీన్ 80, సాలిక్స్) 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలి. ఈ మందు స్ప్రే చేసినప్పుడు పైరు కొంచెం ఎర్రబడుతుంది. కనుక పై పాటుగా నత్రజని ఎరువును వేసుకోవాలి . ఇదికాకపోతే ఎకరాకు 50గ్రా. ఇథాక్సిసల్ఫ్యూరాన్ 15శాతం (సన్ రైస్) లేదా 8 గ్రా. మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ ం క్లోరిమ్యూరాన్ఇథైల్ 20శాతం (ఆల్ మిక్స్) 200 లీటర్ల నీటిలో కలిపి కలుపుపై పడేటట్లు పిచికారి చేయాలి.

### దమ్ము చేసిన పొలంలో నేరుగా విత్తిన పైరులో

**వరి విత్తిన 3-5 రోజుల్లోపు :** పొలంలో నీరు పలుచగా ఉన్నప్పుడు ఎకరాకు 80గ్రా. పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ 10 శాతం (సాథి) ముందుగా అరలీటరు నీటిలో కలుపుకొని, ఆ ద్రావణాన్ని 20 కిలోల పొడి ఇసుకలో కలిపి పొలంలో సమానంగా చల్లాలి. ఈ మందు చల్లిన 2-3 రోజుల వరకు పొలంలోని నీరు బయటకు పోనివ్వటం ... బయట నీరు పొలంలోకి పెట్టటం కానీ చేయరాదు.

**విత్తిన నెల రోజుల తర్వాత:** పొలంలో వెడల్పాకు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరాకు 400గ్రా. 2, 4-డి సోడియం సాల్టు 80శాతం (ఫెర్నాక్సోన్, గ్రీనోక్సన్, క్లీన్ 80, సాలిక్స్) 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలి. ఈ మందు స్ప్రే చేసినప్పుడు పైరు కొంచెం ఎర్రబారుతుంది. గనుక పై పాటుగా నత్రజని ఎరువును వేసుకోవచ్చు లేదా ఎకరాకు 50గ్రా. ఇథాక్సిసల్ఫ్యూరాన్ 15శాతం (సన్ రైస్) పొడి మందును లేదా 8 గ్రా. మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ం క్లోరిమ్యూరాన్ ఇథైల్ 20శాతం (ఆల్ మిక్స్) 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

### మాగాణి వరిలో

**నారుమడి :** నారుమడిలో ఊద నిర్మూలనకు ఒక ఎకరం నారుమడికి ప్రెటిలాక్లోర్ 50శాతం ద్రావకం 400 మి.లీ. (రీఫిట్,ఎరేజ్) 200 లీటర్ల నీటిలో కలిపి నారుమడి విత్తిన 2 లేదా 3 రోజులలో పిచికారి చేయాలి లేదా విత్తిన 14 -నుంచి15 రోజులప్పుడు ఊద నిర్మూలనకు ఎకరం నారుమడికి 400 మి.లీ. సైహాలోఫాప్ బ్యుటైల్ 10శాతం (క్లించర్, రాప్ అప్) 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఊద, వెడల్పాకు కలుపు మొక్కలు నారుమడిలో ఉన్నప్పుడు నారుమడి విత్తిన 15 రోజులకు ఎకరాకు 100 మి.లీ. బిస్పైరిబాక్ సోడియం 10శాతం ద్రావకం (నామిని గోల్డ్, తారక్, అడోరా) 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**నాటిన వరి పొలంలో :**ఊద మొదలగు ఏక వార్షిక గడ్డిజాతి మొక్కలు ఎక్కువగా ఉన్నప్పుడు 1.0 నుండి 1.5 లీటర్ల బ్యుటాక్లోర్ 50శాతం (మాచెటి, హిల్టాక్లోర్) లేదా 80 గ్రా. పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్ 10శాతం పొడి మందు (సాథి) లేదా 400 మి.లీ. ప్రెటిలాక్లోర్ 50శాతం (రీఫిట్, ఎరేజ్) లలో ఏదో ఒకదానిని ఎకరాకు 20 కిలోల పొడి ఇసుకలో కలిపి, నాటిన 3 నుంచి 5 రోజుల్లో పలుచగా నీరు ఉన్నప్పుడు చల్లాలి.

గడ్డి, తుంగ, వెడల్పాకు కలుపు మొక్కలు ఉన్నప్పుడు ఎకరాకు 4 కిలోలు బెన్ సల్ఫ్యూరాన్ మిథైల్ (0.6శాతం) ం ప్రెటిలాక్లోర్ (6 శాతం) (లోండాక్స్ పవర్) గుళికలు లేదా 4 కిలోలు బ్యుటాక్లోర్ 5శాతం గుళికలు మరియు 4 కిలోలు 2,4-డి. ఇథైల్ ఎస్టర్ 4శాతం గుళికలు 20 కిలోల పొడి ఇసుకలో కలిపి, నాటిన 3 నుంచి 5 రోజులలో పొలంలో నీరు పలుచగా ఉన్నప్పుడు సమానంగా వెదజల్లాలి.

నాటిన 15 నుంచి 25 రోజుల సమయంలో... గడ్డి, వెడల్పాకు కలుపు మొక్కలు ఉంటే ఎకరాకు 100 మి.లీ. బిస్పైరిబాక్ సోడియం 10శాతం (నామిని గోల్డ్, తారక్, అడోరా) 200 లీ. నీటిలో కలిపి పొలంలో నీరు తీసి పిచికారీ చేయాలి.

25నుంచి 30 రోజులప్పుడు.... పొలంలో వెడల్పాటి కలుపు మొక్కల ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరాకు 400 గ్రా. 2,4-డి సోడియం సాల్టు 80శాతం (ఫెర్నాక్సోన్, గ్రీనోక్సన్, క్లీన్ 80, సాలిక్స్) లేదా 400 మి.లీ. 2,4-డి ఎమైన్ సాల్ట్ 58శాతం ద్రావకం (వీడ్మార్ సూపర్, వీడార్ 58) లేదా 50గ్రా. ఇథాక్సిసల్ఫ్యూరాన్ 15శాతం (సన్ రైస్) లేదా 8 గ్రా. మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ం క్లోరిమ్యూరాన్ ఇథైల్ 20శాతం (ఆల్మిక్స్) 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయడం ద్వారా వెడల్పాటి కలుపు మొక్కలను నివారించవచ్చు.

వీలైనంత వరకు పంట భూములకు బాగా చివికిన పెంట లేదా చెరువు మట్టి తోలి భూమిలో కలిసేలా గుంటక తోలి, సారవంతం చేసుకోవాలి. సిఫారసు చేయబడిన అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకొని నాణ్యమైన విత్తనాన్ని గుర్తింపు పొందిన సంస్థల నుండి ముందుగా సేకరించి సకాలంలో విత్తుకోవడానికి సిద్ధం చేసుకోవాలి. . . .

# విశాఖ రూట్లో మరమ్మత్తులకు రైల్వేశాఖ ఫిక్స్?... ఈ ట్రైన్లు రద్దు.. ఎప్పటివరకు అంటే...

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ వ్యాప్తంగా రైల్వే భద్రతాపరమైన పనులు మొదలుపెట్టింది. గతేడాది ఒడిస్సాలో బాలసోర్ దగ్గర కోరమాండల్ ఎక్స్ ప్రెస్ ప్రమాదానికి గురైంది. అప్పటి నుంచి మరే ప్రాంతాల్లోను ఇలాంటి ప్రమాదాలకు తావులేకుండా ...రైల్వే అలర్ట్ అయ్యింది. అన్ని రాష్ట్రాల్లోను మరమ్మత్తులు చేస్తుంది. ప్రస్తుతం విశాఖ రూట్లో మరమ్మత్తులు చేయించడానికి రైల్వే ఫిక్స్ అయ్యింది. సెప్టెంబర్? 1 వ తారీఖు వరకు ఈ రూట్లో రైళ్లు నడవనని తెలిపింది.




**రద్దయిన రైళ్ల వివరాలు**

షాలిమార్- హైదరాబాద్ (18045)
పూరీ-ఓఖా (20819)
ఓఖా-పూరీ (20820)
నిజాముద్దీన్-విశాఖపట్నం(12804)
ఛత్రపతి శివాజీ టెర్మినల్-భువనేశ్వర్ (11019)
నర్సాపూర్-నాగర్‌సోల్ (12787)
నాగర్‌సోల్-నర్సాపూర్ (12788)
మచిలీపట్నం-బీదర్ (12749)
బీదర్-మచిలీపట్నం (12750)
హైదరాబాద్-షాలిమార్ (18046)
షిర్డీ సాయినగర్-కాకినాడ పోర్టు (17205)
కాకినాడ పోర్ట్-షిర్డీ సాయినగర్ (17206)
భువనేశ్వర్ -ఛత్రపతి శివాజీ టెర్మినల్ (11020)
యశ్వంత్‌పూర్-టాటా (18112)
టాటా-యశ్వంత్‌పూర్ (18111)
హైదరాబాద్-తాంబరం (12760)
గుంతకల్-బీదర్ (07671) ఆగస్టు 31 వరకు
కాచిగూడ-గుంతకల్ (07670) -సెప్టెంబర్ 1 వరకు
కాచిగూడ-రాయచూర్ (17693) ఆగస్టు 31 వరకు

రద్దయ్యాయి. కొన్ని నెలలుగా విజయవాడ, హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే డివిజన్లలో మరమ్మతు పనులు జరుగుతుండటంతో తీవ్రస్థాయిలో రైళ్లు రద్దవుతున్నాయి.

ప్రయాణికులు చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని మెయిన్ రైళ్లు క్యాన్సిల్ చెయ్యాలంటే రైల్వే మరోలా ఆలోచన చేస్తుంది . జన్మభూమి ఎక్స్ ప్రెస్ ను రద్దు చేశారు ...విమర్శలు భరించలేక తిరిగి ప్రారంభించారు.